రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 17, 2014

# పోలీసు మంత్రిగారి ఆధ్వర్యంలో నడుచుకోవాలా?

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

పోలీసు అధికారి ఒక మంత్రిగారి ఆధ్వర్యంలో నడుచుకోవాలా? తప్పకుండా కాదు. పోలీసు అధికారి తమ బాధ్యతలను చట్టం పరిధిలో నిర్వహిస్తారు. విచారించుట, పరిశోధన, అదుపులోకి తీసుకోవడం, అనుమానితున్ని లేక నిందితున్ని న్యాయ విచారణకు ప్రవేశ పెట్టడం లాంటి ప్రక్రియను శిక్షా స్మృతి, ఇతర చట్టాలు నిర్దేశిస్తాయి.

ప్రసిద్ధ బ్రిటీష్ న్యాయమూర్తి లార్డ్ డెన్నింగ్ ఈ సూత్రాన్ని 1968లో నిర్దేశించారు, అప్పుడు ఆయనిలా అన్నారు:

'ఈ దేశంలోని ప్రతి కానిస్టేబులు ఆయన ఇలా ప్రభుత్వాధికారి నుండి స్వతంత్ర్యంగా వ్యవహరించాలి అని నేను చెప్పడానికి ఏవిధంగాను సంకోచించడం లేదు. ఆ వ్యక్తి హోం శాఖ కార్యదర్శి (మన హోం శాఖ మంత్రికి సమానులు) ఆదేశాల పరిధిలో కూడా లేరు, ... పోలీసు కమిషనర్ కు ఎంత బాధ్యత ఉన్నదో, అంతే బాధ్యత ప్రతి ఉన్నత కానిస్టేబులుకు, దేశ చట్టాలను అమలుచేసే బాధ్యత ఉన్నది. నేరాలను కనిపెట్టేందుకు, నైతిక పౌరులు తమ వ్యవహారాలను శాంతియుతంగా చక్కబెట్టుకొనే విధంగా ఆయన తన మనుషులను ఆదేశించాలి. అతను అనుమానితులను కోర్టులో ప్రవేశ పెట్టాలా వద్దా అన్న నిర్ణయాన్ని తీసుకోవాలి; అవసరమైతే కోర్టు విచారణను పిలిపించి లేక వారు వచ్చేట్టు చూడాలి; ఈ అన్నీ కార్యాల్లో ఆయన చట్టానికి తప్ప మరెవరికీ సేవకులు కాదు.  రాచరికం క్రింద ఉన్న ఎటువంటి మంత్రికి కూడా అతనికి తను చెప్పిన పనులు చేయాలనిగానీ, ఒక పని చేయకూడదనికానీ, ఏ ఒక్క  ప్రాంతంను గురించైనా వ్యాఖ్యానించే అధికారం గానీ; ఒకరిని కోర్టులో ప్రవేశ పెట్టాలని గానీ, ప్రవేశ పెట్టరాదనిగానీ, మరొకరిని శిక్షించాలనిగానీ చెప్పే అధికారం లేదు.  అతనిని మరే ఇతర పోలీసు అధికారి కూడా ఆదేశించరాదు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అతనిపై ఉన్నది. ఆయన చట్టానికే జవాబుదారి, అందులోనూ ఆ చట్టానికి మాత్రమే.'

ఈ సూత్రాన్ని భారత సుప్రీం కోర్టుకూడా వినీత్ నారాయణ్ (జైన్ హవాలా) కేసులో 1998లో పునరుద్ఘాటించింది. పోలీసు అధికారి ఖచ్చితంగా చట్టానికి జవాబుదారి. చట్టం పరిధిలో అతని అధికారాలను, పౌరుల యెక్క స్వతంత్ర్యంగా జీవించే హక్కుకు సమతూల్యముగా ఉండాలి. ఆ అధికారాలను ఉపయోగించే ప్రక్రియలో అతనుగనుక ఈ రక్షణకవచాన్ని ఉల్లంఘిస్తే అతను చట్టానికి వ్యతిరేకముగా ప్రవర్తించినట్టు అవుతుంది. ఒక వ్యక్తి యెక్క స్వాతంత్ర్యాన్ని కాపాడడం అనే ప్రయత్నం, చట్టంలో అంత స్పష్టంగా నిర్వచించక పోయినప్పటికీ, దానికి నిర్దుష్ట ప్రక్రియద్వారా రక్షణకవచం అందచేయడం జరిగింది.

దీనిని ఇతర దేశాల్లో కొనసాగుతున్న పద్దతులతో పోల్చండి. జులై  6, 2000నాడు బ్రిటీష్ ప్రధాన మంత్రి టోనీ బ్లైర్ గారి  16 ఏండ్ల కుమారుడు 'త్రాగి', 'అసమర్దుడుగా' లండన్ ఈస్టు ఎండ్ ప్రాంతంలో పట్టుబడ్డారు. తన తండ్రికి ఇబ్బందికలుగకుండా చూడడం కొరకు తన గుర్తింపు ఆధారాలను అతను మార్చి చెప్పడం జరిగింది. ఆయనను చారింగ్ క్రాస్ పోలీసు స్టేషనుకు తరలించారు. అతడిని ఒక సెల్లులో పెట్టారు. ఆ తరువాత,  ఆ సమయానికి పోర్చుగల్ లో వినోదంలో ఉండిన ప్రధాని బ్లైర్, అతని సతీమణి చేరీ, కొడుకోతో కలిసి పోలీసు స్టేషనుకు వెళ్లారు.  ప్రధాన మంత్రి, అతని సతీమణి మేజర్లుగా సరిగ్గా వ్యవహరించారు, వారి కుమారున్ని పోలీసులు చివరి హెచ్చరికతో విడుదల చేసారు. పోలీసు స్టేషనుకు వెల్లడంవలన తాను చేసిన తప్పు ఏమీ లేదని, పోలీసులు తన దగ్గరకు వచ్చే కంటే తను అక్కడికి వెళ్లడం ఉచితంగా భావించానని తరువాత ఆయన అన్నారు. 'పిల్లలకు తండ్రిగా వ్యవహరించడం కష్టమైన పనే మరి' అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి పోలీసుల అధికారానికి తల వంచాలే తప్ప, మరోవిధంగా వ్యవహరించడం సబబు కాదు.

చింతించాల్సిన విషయం ఏమిటంటే, ఢిల్లీ లో ఒక ప్రాంతీయ మంత్రి వలన, విదేశీ స్త్రీలు హింసింపబడ్డారు. వారిని కొట్టారు, వైద్య పరీక్షలకు గురిచేశారు. వాటిలో 'కావిటీ' టెస్టు కూడా ఒకటి. దానిని పోలీసులు చేయలేదు, కానీ ఆం ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేసారు. ఏ మర్యాద గల న్యాయ వ్యవస్థలోనైనా ఇది చట్ట విరుద్ధమైన చర్య, ఆయన చట్ట విరుద్ధంగా ప్రవర్తించి నందుకుగాను బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండేది.  ఈ సంఘటనలో నా మెప్పుని పొందిన నాకు తెలియని వ్యక్తి ఎ.సి.పి. బి.ఎస్. జాఖర్, ఆయన మంత్రికి ఎదురు నిలిచి, చట్టాన్ని కాపాడారు. మనమందరం ఎ.సి.పి. బి.ఎస్. జాఖర్ కు సలాము చేద్దాం.

✲✲✲✲✲